Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 138
మంగళవారం 26 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కళ్యాణ్ అసంతృప్తి

గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష

రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం

వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం

2

## చిప్ నుంచి షిప్ వరకు... ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం






2


టెక్నాలజీతో ఏపీని వేగంగా ముందుకు తీసుకెళతామన్న సీఎం చంద్రబాబు

అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన

ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం

23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వెల్లడి

చిప్ నుంచి షిప్ వరకు తయారీపై దృష్టి సారించామని స్పష్టం



## ఏపీలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 25)

దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ▶ 2లో

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి



ప్రభుత్వం నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక మోసం చేసిన డీఎస్సీనా అని జగన్ ప్రశ్న

డేటీ లీక్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ ద్రోహం చేశారని మండిపాటు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 25)

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత ▶ మిగతా 2లో

## బండారు దత్తాత్రేయ జీవితం భావితరాలకు ప్రేరణ



(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం,మే 25)

విశాఖ అభివృద్ధిలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యపాత్ర పోషించారని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన దత్తాత్రేయ జీవితచరిత్ర 'ప్రజల కథే.. నా ఆత్మకథ' పుస్తక పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమానికి ▶ 2లో....

## ప్రజల సేవింగ్స్ తగలబెట్టడానికి పెట్రోల్ చల్లుతున్నారు

### కేంద్రంపై ఖర్గే ఫైర్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 25)

దేశంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరలపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, ▶ మిగతా 2లో

## రహస్య ప్రదేశంలో మొజ్తాబా ఖమేనీ.. దూతలతోనే మెసేజ్‌లు..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 25)



అమెరికా–ఇరాన్ మధ్య శాంతిఒప్పందంపై సుదీర్ఘంగా చర్చలు జరుగుతున్నా.. అవి ఇంకా ఓ కొలిక్కిరాలేదు. దీనికి కారణం ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అందుబాటులో లేకపోవడమేనని తెలుస్తోంది. మొజ్తాబా ప్రస్తుతం రహస్య ప్రాంతంలో ఉన్నాడని అగ్రరాజ్య ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. కేవలం దూతల సాయంతోనే అధికారులు, నాయకులకు ఖమేనీ సందేశాలు పంపిస్తున్నాడట."అమెరికా–ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్‌ను మొజ్తాబా ఖమేనీ చూసినట్లు మాకు సమాచారం అందింది. అయితే, దానిపై ఆయన నుంచి ఇంకా ఎటువంటి సమాధానం రాలేదు. ఇరాన్‌కు చెందిన సీనియర్ అధికారులు కూడా ఖమేనీని నేరుగా సంప్రదించలేకపోతున్నారు. అందుకే చర్చలు ఆలస్యమవుతున్నాయి" అని అమెరికా నిఘా వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. ▶ మిగతా 2లో

## సవాళ్లు బయటి నుంచే.. భయపెట్టే ప్రచారం తగదు

### నిర్మలా సీతారామన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 25)

పశ్చిమాసియా రూపంలో ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో చమురు, ఎరువులు, విదేశీ మారకంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇందులోభాగంగానే ప్రధాని మోదీ పొదుపు చర్యలను ప్రకటిస్తే.. దేశ ఆర్థిక పరిస్థితిపై నిరాశావాదం వ్యాప్తికి కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ముంబయిలో జరిగిన సిడ్బీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆమె ప్రసంగించారు.పశ్చిమాసియా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా ఇంధనం, ఎరువులు, బంగారం ధరలు భారీగా పెరిగాయని నిర్మలా సీతారామన్ గుర్తుచేశారు. ఈ మూడింటికీ డాలర్ల రూపంలో చెల్లింపులు జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విదేశీ మారకం తరిగిపోకుండా ఈ మూడింటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశీయంగా వృద్ధికి ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతోనే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గించినట్లు వివరించారు. దీనివల్ల రూ.1 లక్ష కోట్ల మేర ప్రభుత్వం ఆదాయం కోల్పోతోందన్నారు.అంతర్జాతీయ సవాళ్ల నేపథ్యంలోనే మూడు ఎఫ్‌లపై (ఫ్యూయల్, ఫెర్టిలైజర్, ఫారెక్స్) దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ పౌరులకు తెలియజెప్పారని నిర్మలా సీతారామన్ అన్నారు. ▶ మిగతా 2లో

## డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 25)



డ్వాక్రా మహిళలకు ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకుగానూ గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందించనున్నట్లు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ రుణ మొత్తాన్ని దీన్‌దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల కార్యక్రమం కింద ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తారని వెల్లడించారు. ▶ 2లో

## గిరిజనులపై యూసీసీ ప్రభావం ఉండదు



### కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టీకరణ

### సదస్సులో విల్లు ఎక్కుపెట్టిన అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 25)

ఢిల్లీ: ప్రతిపాదిత ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) గిరిజనులను ఏ విధంగానూ ప్రభావితం చేయదని, వారికి ఎలాంటి నష్టం జరగదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. కొందరు ఈ విషయంపై కుట్రలు పన్నుతూ తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తున్నారని, అటువంటి వదంతులను నమ్మవద్దని గిరిజన వర్గాన్ని ఆయన కోరారు. గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని ఎర్రకోట మైదానంలో ఆరెస్సెస్ అనుబంధ 'జనజాతి సురక్షా మంచ్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'జనజాతి సాంస్కృతిక సమాగమం' అనే సదస్సులో అమిత్ షా ప్రసంగించారు. 'యూసీసీ అమలు చేస్తున్న భాజపా పాలిత రాష్ట్రాల్లో గిరిజన వర్గాలను దాని పరిధి నుంచి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక నిబంధనలను రూపొందించారు. గిరిజన వర్గాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాల ప్రకారం జీవించే హక్కును యూసీసీ హరించేస్తుందంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గిరిజన వర్గాలు, ఆదివాసి సమాజంపై యూసీసీలోని ఏ నిబంధనను విధించబోం.గిరిజనులను బలవంతంగా మరొక మతానికి మార్చే హక్కు ఎవరికీ లేదు. గత ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం రూ.28 వేల కోట్లు కేటాయిస్తే ప్రధాని మోదీ దాన్ని రూ.1.54 లక్షల కోట్లకు పెంచారు' అని అమిత్ షా తెలిపారు. ▶ మిగతా 2లో

# చిప్ నుంచి షిప్ వరకు... ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 25)**

టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని, యువతకు అపార అవకాశాలు సృష్టిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సోమవారం విజయవాడలో జరిగిన 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీపై ఆధారపడి ఉందని, దీన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మారుస్తామని, క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తిని కూడా ఇక్కడే చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. యువత, విద్యాసంస్థలు ఈ నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు.రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నాన్ని ప్రపంచానికే డేటా సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. స్టీల్, అల్యూమినియం, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. పుట్టపర్తి నుంచి బెంగళూరు వరకు డిఫెన్స్ కారిడార్‌గా, రాయలసీమను రూ.40 వేల కోట్ల పెట్టుబడితో ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఐదో తరం ఫైటర్ జెట్ యుద్ధ విమానాల టెస్టింగ్ ఫెసిలిటీని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సూర్యలంక, గండికోట వంటి పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు.

ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' పిలుపునకు అనుగుణంగా రాష్ట్రంలో మాన్యుఫ్యాక్చరింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, పరిశ్రమలు వాస్తవ రూపంలో కార్యకలాపాలు ప్రారంభించేలా చూస్తున్నామని, 'సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. గత 23 నెలల్లో నెలకు రూ.లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు.ఎంఎస్ఎంఈ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకొచ్చామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రం నుంచి 100 యునికార్న్ సంస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ప్రారంభించిన సీఎం**

అంతకుముందు, విజయవాడలో 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల స్థలంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇలాంటి మరో ఐదు కన్వెన్షన్ సెంటర్లను నిర్మిస్తామని ఈ వేదికగా సీఎం హామీ ఇచ్చారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 25)**

రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,600 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన పనులకు ఇప్పటికీ డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో సీఎం చంద్రబాబుకు వివరించాలని అధికారులను ఆదేశించారు.

సరైన ప్రణాళిక లేకుండా ఒకే ఏడాదిలో 7 వేల పనులు హడావుడిగా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని పవన్ హెచ్చరించారు. "పాడైపోయిన సిమెంట్‌తో పనులు చేసి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, స్పష్టమైన డేటా లేకుండా అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వదు" అని స్పష్టం చేశారు.

గత పుష్కరాల తొక్కిసలాట ఘటనలు పునరావృతం కాకుండా, ఆరు జిల్లాల్లోని 274 పంచాయతీల వరకు ఏర్పాట్లు విస్తరించాలని, గోదావరి కాలుష్య నివారణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశాన్ని త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఈ

**మొదటి పేజీ తరువాయి**

సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల నిధుల సమీకరణలో పవన్ కల్యాణ్ ఆశాకిరణంలా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి

ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు."మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలి." అని చంద్రబాబు అన్నారు.

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి

జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు.

డీఎస్సీలో 'స్పోర్ట్స్ కోటా' పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకున్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగించి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బండారు దత్తాత్రేయ జీవితం భావితరాలకు ప్రేరణ

నగరంలో 400 పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రి, పేద ప్రజలకు శాశ్వతగూడు కల్పించాలన్న లక్ష్యంతో వాంబేకాలనీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నా గోడల మధ్య కాకుండా ప్రజల మధ్య ఉంటూ ప్రజానాయకుడిగా నిలిచారన్నారు. రాజకీయాల్లోకి వచ్చినా మూలాలు మరిచిపోలేదని, ఆయన జీవితం భావితరాలకు ప్రేరణ కావాలని పేర్కొన్నారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాజకీయ విలువలు రోజురోజుకూ పతనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నమైన ఆలోచనలు ఉన్న వారందరితో ఒకే వేదికపై కలవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలంటే ప్రజాసేవ మాత్రమేనని, అదే తాను నమ్ముతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు, మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, భాజపా ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవింగ్స్ తగలబెట్టడానికి పెట్రోల్ చల్లుతున్నారు

డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు.

దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

## రహస్య ప్రదేశంలో మొజ్తాబా ఖమేనీ.. దూతలతోనే మెసేజ్‌లు..

ఖమేనీతో పాటు టెహ్రాన్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు కూడా వారాలతరబడి బంకర్లలోనే ఉంటున్నట్లు తెలుస్తోంది. వీరంతా నేరుగా మాట్లాడుకోవడం లేదని సమాచారం.

ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తొలిరోజే సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీని అంతమొందించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అలీ ఖమేనీ కుమారుడు మొజ్తాబాను సుప్రీం నేతగా ఎన్నుకొన్నారు. అయితే, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మొజ్తాబా కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి పలుమార్లు వార్తలు రాగా.. వాటిని ఇరాన్ తోసిపుచ్చింది. ఆయన ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపింది. అయితే, ఇప్పటివరకు మొజ్తాబా బహిరంగంగా కన్పించలేదు, మాట్లాడలేదు. దీంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఖమేనీ హోదాలో ఎవరున్నా వారు తమ టార్గెట్‌లోనే ఉంటారని ఇజ్రాయెల్ పదేపదే హెచ్చరికలు పంపుతోంది. ఈ పరిణామాల వేళ మొజ్తాబా రహస్య ప్రాంతంలో ఉన్నట్లు వార్తలు ప్రాధాన్యం సంతరించుకుంది.

## సవాళ్లు బయటి నుంచే.. భయపెట్టే ప్రచారం తగదు

దీన్ని అవకాశంగా మార్చుకున్న కొందరు నిరాశవాదులు ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతోందన్న స్థాయిలో ప్రచారం చేస్తున్నారని, ఇది ఏమాత్రం సరికాదన్నారు. ప్రజలకు చేసే మంచిని విస్మరించి.. లేనిపోని ప్రచారాలను తెర పైకి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితులకు బాహ్య కారకాలే కారణమన్న సంగతి విస్మరించకూడదని చెప్పారు. ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి.. భయాందోళన కల్పించడం సరికాదని విమర్శించారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఢోకా లేదని నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటించారు.

## డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం

దరఖాస్తుకు ఐఈఎల్ఏ (వ్యక్తిగత ఎంటర్‌ప్రైజ్ లోన్ అప్లికేషన్) విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని, దీన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'డ్వాక్రా మహిళలు ఇప్పటికే నిర్వహిస్తున్న.. లేదంటే కొత్తగా ప్రారంభించే యూనిట్ల కోసం రుణ సదుపాయం పొందొచ్చు. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మునగ, తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తి, నర్సరీలు, సోలార్ డ్రయ్యర్లు, రక్షిత సాగు, చేపల ప్రాసెసింగ్ తదితర యూనిట్ల ఏర్పాటును ఈ పథకం కింద ప్రోత్సహిస్తారు. దీనికి సంబంధించిన డీపీఆర్ తయారీ, దరఖాస్తులోనూ సెర్ప్‌లోని వెలుగు విభాగం అధికారులు సహకరిస్తారు' అని మంత్రి తెలిపారు.

## గిరిజనులపై యూసీసీ ప్రభావం ఉండదు

**వారిని ఎస్టీ కేటగిరీ నుంచి తొలగించాలి..**

ఇతర మతాల్లోకి మారిన గిరిజనులను ఎస్టీ కేటగిరీ నుంచి తొలగించాలంటూ ఈ సదస్సుకు హాజరైన గిరిజనులు డిమాండు చేశారు. అందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 342ని సవరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి సుమారు 500 తెగలకు చెందిన 1.5 లక్షల గిరిజనులు తరలివచ్చారు. వారంతా తమ సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. క్రైస్తవం, ఇస్లాం సహా ఇతర మతాలను స్వీకరించిన గిరిజనులు ఎస్టీ కేటగిరీ ప్రయోజనాలను అందుకోవడం తగదని, వారిని గిరిజనులుగా గుర్తించకూడదన్న డిమాండు 1960ల నుంచే ఉందని జనజాతి సురక్షా మంచ్ అస్సాం ప్రాంత్ ప్రతినిధి మాలయ జిగ్డుంగ్ చెప్పారు.

## గుర్తు తెలియని వృద్ధమహిళకు ఆశ్రయం








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)**

ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఒంగోలు ఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ,సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి సుప్రియకి ఫోన్ చేసి సుమారు 80 సంవత్సరములు వయసు గలిగిన వృద్ధ మహిళ రైల్వే స్టేషన్లో ఒంటరిగా ఉన్నది అని ఆమె గురించిన వివరములు ఏమీ లేవని, ఎవరో ఇక్కడ వదిలి వెళ్ళినట్లు ఉన్నారు అని ఆమెకు ఆశ్రయం కల్పించవలసిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఓఎస్‌సి సిబ్బంది సదరు వృద్ధ మహిళను రెస్క్యూ చేసి ఓఎస్‌సి నందు తాత్కాలిక ఆశ్రయం కల్పించి ఆమెను శుభ్రం చేసి, వివరములు అడగగా ఆమె తను ఒంటరి మహిళలని తనకు ఎవరూ లేరని బెంగాల్ ,హిందీ భాషల్లో అస్పష్టంగా తెలియపరచినది. కావున ఆమె ఎక్కడన్నా ఐడెంటిఫై అవుతుందేమో అనే ఉద్దేశంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఒంగోలు వారికి, జిఆర్‌పి పోలీస్ స్టేషన్ వారికి ఫోటోలు పంపించి సమాచారం తెలియపరచడమైనది ఆమెకు ఎవరూ లేనందున ఆమె పనులు ఆమె చేసుకోలేనందున వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించుటకు ఒంగోలు నందు ప్రయత్నం చేయగా సదరు వసతి ప్రస్తుతానికి అందుబాటులో లేనందున పొన్నూరు నందలి శాంతం కరుణాలయం డైరెక్టర్‌తో మాట్లాడి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పిడి నాగమణి అనుమతితో సదరు వృద్ధ మహిళను శాంతం కరుణాలయంకు పంపించడమైనది. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ జ్యోతి సుప్రియ, పిఎఫ్ఓ గౌతమి, కేస్ వర్కర్ సుభాషిణి, సెక్యూరిటీ కృష్ణా, ప్రియాంకలు పాల్గొన్నారు.

## బత్తుల అంకయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 25)**

మండలంలోని గొబ్బూరు గ్రామంలో విషాదం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బత్తుల కాశయ్య కుమారుడు బత్తుల అంకయ్య మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ గొబ్బూరు గ్రామానికి చేరుకుని అంకయ్య భౌతికకాయానికి పూలమాల వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని బత్తుల అంకయ్యకు ఘనంగా నివాళులర్పించారు.


## మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ

**జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 25)**



స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడుకు భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చి పొదిలిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంట్ పరిధిలో జరుగబోయే మహానాడులో ముస్లిం మైనారిటీ సెల్ సభ్యులు తప్పకుండా వర్చువల్ విధానంలో మీ మీ నియోజకవర్గాలలో పాల్గొని మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో మహానాడు పండుగలు ఎన్నో వేదికల పై కలిసి మహానాడును పండుగలా జరుపుకున్నామన్నారు. పార్టీ కుటుంబ సభ్యులుగా కలిసి ఆనందాన్ని పంచుకున్నామన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆన్లైన్‌లో మహానాడు జరుపుకున్నామన్నారు. ఇప్పుడు ప్రపంచం ఎదురుకుంటున్న ఆర్థిక విపత్తు ను దేశం కోసం ఆర్థిక భారం తగ్గించేందుకు 2026 మహానాడు మళ్ళీ ఆన్లైన్‌లో హైబ్రీడ్ కొత్త పద్ధతిలో జరుపుకోబోతున్నామని తెలిపారు. కార్యకర్తలు అందరూ తమ నియోజకవర్గాల పరిధిలో అందరూ పాల్గొనాలన్నారు. ఎందుకంటే ఎక్కడో జరిగే మహానాడుకు మనం అందరం ఎంత దూరమైనా వెళతామన్నారు. ఇప్పుడు మీ నియోజకవర్గంలోనే జరగబోతున్న మహానాడు ఒక గొప్ప కార్యక్రమంగా ఉండే విధంగా కృషి చేద్దామని రసూల్ పిలుపునిచ్చారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
26.05.26 మంగళవారం

# కష్టం కార్యకర్తలకు....ఫలితం మాత్రం నాయకులకు
# పార్టీ మారిన వారికే ప్రాధాన్యత

**పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తకు కష్టాలే**
**కార్యకర్తల పుట్టినిల్లుగా ఉన్న తెలుగుదేశం**
**నేడు మెట్టినిల్లులా మారిన తెలుగుదేశంపార్టీ**
**తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న పార్టీ కార్యకర్తలు**
**ప్రజాప్రతినిధుల వ్యవహారశైలితో అసంతృప్తిలో కార్యకర్తలు**
**అధికారం ఉన్నా లేకున్నా వైసీపీ వారికే పట్టం**
**మహానాడు తర్వాతైనా కార్యకర్తలకు న్యాయం జరిగేనా**
**ఇదే కార్యకర్తల్లో మెదులుతున్న వెయ్యి డాలర్ల ప్రశ్న**




**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 25)**
పార్టీ అధికారంలో లేని సమయంలో ఎంతో శ్రమించి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేసిన కార్యకర్త కు నేడు పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి రెండేళ్ళయినా అసంతృప్తి జ్వాలలే...కష్టపడ్డందుకు కనీస గౌరవం కరువు. అటు పార్టీలోనూ ఇటు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అదే పరిస్థితి. ఎవరైనా పార్టీ ఓడిపోతుందని ప్రచారం చేశారో, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవరని ప్రచారం చేపట్టారో అటువంటి నాయకులకే నేడు అటు పార్టీలోనూ ఇటు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పనులు జోరుగా సాగుతున్నాయంటే తెలుగుదేశం పార్టీలో కార్యకర్త పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి రెండేళ్ళు గడుస్తున్నా పార్టీ కార్యకర్తల్లో మాత్రం ఏ మాత్రం ఉత్సాహం లేదు. పైగా తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎక్కడకు వెళ్లినా కనీస గౌరవం కరువవుతుంది. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళితే కుర్చీ వేసి కూర్చోబెట్టి మరీ పనులు చేసి పెడతారని అప్పటి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, నేటి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు బహిరంగంగా ప్రకటించారు. అయితే నేటికీ చాలా మంది కార్యకర్తలకు కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో వారి సొంత పనులు కూడా చేసుకోలేని దుస్థితి దాపురించింది. ఇందుకు ప్రధాన కారణం ఎవరనేది పార్టీ అధిష్టానం ఇప్పటికైనా పునరాలోచించాలి.

ఒకప్పటి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 12 నియోజకవర్గాలకు గాను 10 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జండా రెపరెపలాడింది. ఇందుకు ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత అధిక శాతం కాగా కార్యకర్తలందరూ బలంగా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అహర్నిశలు కృషి చేసి ఎమ్మెల్యే అభ్యర్థులతో ఇబ్బందులు ఉన్నా వాటన్నింటిని పక్కన పెట్టి మరీ వారి గెలుపుకు ఎన్నికల సమయంలో ఇండ్లు, వాకిళ్ళు వదిలి మరీ తిరిగి గెలిపించుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక అంతే అప్పటి నుండి నేటి వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 70 శాతంకు పైగా నియోజకవర్గాల్లో కష్టపడి పని చేసిన కార్యకర్తలకన్నా వైసీపీ నుంచి పార్టీలు మారి వచ్చిన నాయకులకే స్థానిక ప్రజా ప్రతనిధులు పనులు, ఇతరత్రా వ్యవహారాల్లో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. మెజార్టీ నియోజకవర్గాల్లో పార్టీలు మారుతున్న వారికి పుష్కలంగా పనులు జరుగుతున్నాయి. కానీ అధికారం లేని సమయం నుంచి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు తీవ్రంగా కృషి చేసిన కార్యకర్తలకు మాత్రం గుండుకొడుతున్న పరిస్థితి స్పష్టంగా ఉంది. ఈ మధ్య కాలంలో కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెంతో పాటు మరి కొన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీ నేతలకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సక్రమంగా కాకపోవడం, వర్కులు, ఇతరత్రా పనులు ఏవీ కూడా పార్టీ కార్యకర్తలకు కాకుండా వైసీపీకి చెందిన వారికే పనులు జరుగుతున్న తీరును అటు ప్రజలు, ఇటు పార్టీలోని కార్యకర్తలు నిశితంగా గమనిస్తున్నారు. ఇంకా ప్రభుత్వం మూడేళ్ళు ఉంది. ఇప్పటికైనా అధిష్టానం కింది స్థాయిలో కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు ఏమిటో తెలుసుకుని కార్యకర్తలకు న్యాయం చేయకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే తిరిగి కూటమి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో పట్టడం ఖాయమని కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారంటే పార్టీలో అంతర్గత పోరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరి అధిష్టానం ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే డిజిటల్ మహానాడు తర్వాత అయినా కార్యకర్తలకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాలి మరి...!

# జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీ రద్దు

**జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**
**20 మంది నేతలు....54 వివాదాలు**
**ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకుల తీరుపై ఆగ్రహం**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 25)**
నేటి నుంచి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవహారాలు పర్యవేక్షణ చేయాలని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఆయన కేంద్ర పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశంలో ఆ నిర్ణయాన్ని వెల్లడించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని జనసేన పార్టీ నాయకుల మధ్య లోపించిన సఖ్యత, పార్టీ నియమాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తున్న తీరు పై ఈయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీ మొత్తాన్ని రద్దు చేస్తూ సోమవారం నిర్ణయం తీసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్‌తో సహా జిల్లా కార్యవర్గ (తరువాయి 4లో...)


# పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు యువత ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 25)**
ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఒంగోలు మండలం దసరాజుపల్లి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్థానికులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రకాశం జిల్లాలో రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండో సోల్, జిందాల్ వంటి పెద్ద పరిశ్రమల రాకతో పారిశ్రామికీకరణ వేగం పుంజుకున్నట్లు చెప్పారు. వీటికి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తున్నాయన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాటి అవసరాలు తీర్చేలా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 38 నియోజకవర్గాలలో వీటిని ఏర్పాటు చేస్తుండగా, ఇందులో ఒంగోలు, కందుకూరు నియోజకవర్గాలు కూడా ఉన్నట్లు తెలిపారు. కందుకూరుకు సంబంధించి అయ్యవారిపల్లిలో 100 ఎకరాలలో, ఒంగోలు నియోజకవర్గానికి సంబంధించి దశరాజుపల్లిలో 5 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దసరాజు పల్లిలో ఈ పార్కుకు అవసరమైన రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలను (తరువాయి 4లో...)


షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
బ్రతికున్న మనిషిని చంపిన ఉపాధి సిబ్బంది
www.shanmukhavelugu.com
25 May 2026 - Page 3

# షణ్ముఖ వెలుగు దినపత్రిక కథనంపై స్పందించిన ఏపీడీ
# గుంటూరు భాస్కర్‌రెడ్డి జాబ్‌కార్డు యాక్టివేట్

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 25)**
షణ్ముఖ వెలుగు దినపత్రికలో సోమవారం ప్రచురితమైన " బ్రతికున్న మనిషిని చంపిన ఉపాధి సిబ్బంది " కథనం పై మార్కాపురం జిల్లా ఏపీడి నిర్మలాదేవి స్పందించారు. మార్కాపురం ఉపాధి కార్యాలయ సిబ్బందితో చర్చించారు. వాస్తవాలు తెలుసుకుని గుంటూరు భాస్కర్‌రెడ్డి జాబ్ కార్డును యాక్టివేట్ చేసినట్లు ఆమె షణ్ముఖ వెలుగు ప్రతినిధికి తెలియజేశారు. దీంతో గుంటూరు భాస్కర్‌రెడ్డి షణ్ముఖ వెలుగు దినపత్రికకు, మార్కాపురం జిల్లా ఏపిడి నిర్మలాదేవి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అధునాతన సాంకేతిక కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 25)**
మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు అధునాతన సాంకేతిక కోర్సులను నేర్చుకోవాలని తద్వారా మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నూతన టెక్నాలజీ పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ బస్సులో శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బస్సులోనే శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్స్, సెన్సార్స్, 3డి ప్రింటింగ్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. 7వ తరగతి నుంచి బీటెక్ విద్యార్థుల వరకు ఈ కోర్సులను నేర్చుకో వచ్చున్నారు. 26న కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్, 27న ఎర్రగొండపాలెంలో, 29న గిద్దలూరులో, 30 వ తేదిన కనిగిరిలో మొత్తం 500 మందికి శిక్షణ ఇవ్వనున్నట్ల పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎస్. సుబ్బారావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మే 25)**
బాపట్ల జిల్లా డిఫెన్స్ సోల్జర్స్ గ్రూప్ సభ్యుల ఔదార్యం చిన్నగంజాం ప్రమదంలో మరణించిన బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన హవల్దార్ చాగంటి మహేష్‌రెడ్డి కుటుంబనికి బాపట్ల జిల్లా డిఫెన్స్ గ్రూప్ సభ్యులు అడంగా నిలబడ్డారు. జవాను కుటుంబానికి బాపట్ల జిల్లా డిఫెన్స్ సోల్జర్స్ గ్రూప్ తరపున నుంచి సేకరించిన రూ.80 వేల నగదును సోమవారం చాగంటి మహేష్‌రెడ్డి సతీమణి దాక్షాయణికి అందజేశారు. ముందుగా హవల్దార్ మహేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రూప్ సభ్యులు భావితరాల భవిష్యత్తు కోసం, పర్యావరణాన్ని దృష్టిలోకి తీసుకొని మహేష్‌రెడ్డి జ్ఞాపకార్థం ఒక మొక్కని నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా డిఫెన్స్ గ్రూప్ సభ్యులు, జవాన్ చాగంటి మహేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)**
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సోమవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబును క్యాంపు కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి, ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకలు, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఐషయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని పరిశీలించిన చందన స్రవంతి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 25)**
27, 28 తేదీల్లో స్థానిక టిడిపి కార్యాలయం సమీపంలో జరుగుతున్నటువంటి మహానాడు కార్యక్రమాన్ని సోమవారం మహానాడు పరిశీలకురాలు డాక్టర్ పి చంద్ర స్రవంతి జరుగుతున్న వంటి పనులను పరిశీలించి మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావుని వివరాలడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహానాడు డిజిటలైజేషన్ పద్ధతిలో నెరవేస్తున్నారు కాబట్టి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, ఉన్నం శ్రీనివాసరావు, కంటు గోపికృష్ణ, పల్లపోతు రమేష్‌బాబు, తానికొండ మహేంద్ర, దాసరి కృష్ణారావు, మన్యం మల్లికార్జున, చిడిపోతు శ్రీకాంత్, పసల రమణయ్య, అనుమోలు సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కందులాపురంలో విషాదం ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 25)**
మండలంలోని కందులాపురం హరిజన కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆరె కిరణ్ కుమార్ (44) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతను అవివాహితుడు. అనేక సంవత్సరాలుగా మద్యానికి బానిసగా ఉన్నట్లు సమాచారం.మద్యపానం కారణంగా కుటుంబ సభ్యులు తరచూ మందలించేవారని, సుమారు మూడు నెలల క్రితం మద్యం మానేసిన తర్వాత అతని మానసిక పరిస్థితి అస్థిరంగా మారినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

# పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు యువత ముందుకు రావాలి





రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ దిశగా కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఒంగోలుతో ఈ గ్రామానికి అనుసంధానమైన రోడ్లను విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దశరాజు పల్లి గ్రామంలో ఇప్పటికే దాదాపు కోటి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. స్థానికుల సూచన మేరకు కరవది, వలేటివారిపాలెం గ్రామాలకు కూడా అనుసంధానం పెంచుతామన్నారు. అన్ని మౌలిక వసతులను ఈ పార్కులో కల్పిస్తామని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వినియోగించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు స్థానికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి శంకుస్థాపన చేసి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించగా దసరాజుపల్లిలో ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మదన్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీ రద్దు

సభ్యులతో కూడిన కమిటీని రద్దు చేయడం జరిగిందని, ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ, పార్టీ నియమాలను దాటిన వారందరి నుంచి వివరణ తీసుకోవాలని కేంద్ర కార్యాలయానికి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 20 మంది నాయకులు ఉంటే 54 వివాదాలు ఉంటున్నాయన్నారు. వాటన్నింటి తానే స్వయంగా పరిశీలించి నూతన కమిటీని ఏర్పాటు చేస్తానని తెలిపారు. పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహించేవారి పై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త కమిటీని నియమించే వరకూ ఉమ్మడి ప్రకాశం జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఆక్రమణల తొలగింపు, ప్రజల భద్రతే లక్ష్యం

## ఒంగోలు వన్‌టౌన్ పోలీసుల ఫుట్ పెట్రోలింగ్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 25)**
ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారుల పై ఆక్రమణల నివారణ లక్ష్యంగా ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రత్యేక ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రద్దీ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహిస్తూ ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా రహదారుల పై అక్రమంగా వాహనాలు నిలిపివేయడం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, వ్యాపారులు ఫుట్‌పాత్‌లు మరియు రహదారులను ఆక్రమించకుండా సహకరించాలని సూచించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేర నియంత్రణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి ఫుట్ పట్రోలింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# చెడ్డి గ్యాంగ్ కదలికల నేపథ్యంలో ఒంగోలులో హై అలర్ట్ రైల్వే స్టేషన్, బస్టాండ్, లాడ్జీల పై ప్రత్యేక తనిఖీలు

### వేలిముద్రల ఆధారంగా అనుమానితుల తనిఖీ
### అనుమానస్పద వ్యక్తులపై తక్షణమే సమాచారం ఇవ్వండి
### ప్రజలకు ఒన్ టౌన్ సిఐ కె వెంకటేశ్వరరావు సూచన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)**
రాష్ట్రంలో చెడ్డి గ్యాంగ్ సంచరిస్తున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఒంగోలు పట్టణంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, లాడ్జీలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గుర్తించి వేలిముద్రల ఆధారంగా పరిశీలనలు చేపట్టారు. వారి వివరాలను సేకరించి గత నేర చరిత్ర ఉన్నదా అనే కోణంలో పరిశీలించారు. లాడ్జీ యాజమాన్యాలకు సరైన గుర్తింపు పత్రాలు పరిశీలించిన తర్వాతే గదులు కేటాయించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, నేరాల నివారణకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని సీఐ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# నవధాన్యాలు అంటే 9 రకాల ధాన్యాలు

**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మే 25)**
నవధాన్యాలు అంటే 9 రకాల ధాన్యాలు అని రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్ ప్రతినిధి చతరాసి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని పెదారికట్ల గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలను పొలంలో వేయడాన్ని నవధాన్యాల పంట, మిశ్రమ పంట, లేదా హరిత ఎరువు అంటారు. దీని వల్ల పొలానికి చాలా లాభాలు ఉన్నాయన్నారు. నవధాన్యాల్లో పప్పు జాతి మినుము, పెసర, ఉలవ, కంది, శనగ, ధాన్యం జాతి జొన్న, సజ్జ, కొర్ర, నూనె గింజలు నువ్వులు, ఇతర గోధుమ, బియ్యం.

**పొలానికి కలిగే లాభాలు**

**నేల సారం పెరుగుతుంది :** పప్పు జాతి మొక్కలు వేర్లలో ఉండే రైజోబియం బ్యాక్టీరియా ద్వారా గాలిలోని నత్రజనిని తీసుకుని నేలలో స్థిరపరుస్తాయి. ఇది యూరియాకి నేచురల్ ప్రత్యామ్నాయం. 1 ఎకరాకి 25-30 కేజీల యూరియా ఆదా అవుతుంది.




**నేల గుల్లబారి, నీరు ఇంకుతుంది :** వేరు వేరు మొక్కల వేర్లు వేరు లోతులకు వెళ్తాయి. నేల గట్టిపడకుండా గుల్లబారుతుంది.- వర్షపు నీరు బాగా ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయి.
కలుపు, పురుగుల బెడద తగ్గుతుంది
దట్టంగా పెరగడం వల్ల కలుపు మొక్కలు రావు. కలుపు తీసే ఖర్చు తగ్గుతుంది.- ఒక పంటపై వచ్చే పురుగు ఇంకో పంటపై రాదు. పురుగు మందుల ఖర్చు 40-50% తగ్గుతుంది.

**హరిత ఎరువుగా ఉపయోగం :** 45-60 రోజుల తర్వాత పచ్చగా ఉన్నప్పుడే దున్నేస్తే అది కంపోస్ట్ లాగా మారిపోతుంది. నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూమి మెత్తగా అవుతుంది. ఎకరాకి 4-5 టన్నుల పశువుల ఎరువుతో సమానం.

**నేల కోత నివారణ :** వర్షాకాలంలో వాన నీరు నేలను కోసుకుపోకుండా ఈ మొక్కలు కాపాడతాయి. సారవంతమైన పై పొర కొట్టుకుపోదు. 6. తక్కువ ఖర్చు, ఎక్కువ లాభం- రసాయన ఎరువులు 30-40% వరకు తగ్గించుకోవచ్చు. తర్వాత వేసే ప్రధాన పంట దిగుబడి 15-20% పెరుగుతుంది.

**ఎలా వేయాలి - సమయం :** ఖరీఫ్ ముందు మే-జూన్ లో, లేదా పంట తీసిన వెంటనే ఖాళీ పొలంలో2. విత్తనాలు: అన్నీ కలిపి ఎకరాకి 20-25 కేజీలు చల్లుకోవాలి3. 45-60 రోజులకు పూత దశలో దున్నేయాలిలినేల ఆరోగ్యం కాపాడుకోవడానికి నవధాన్యాలు బెస్ట్ పద్ధతి. ఈ అవగాహన సదస్సులో కొనకనమిట్ల మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్‌రావు, రీసోర్స్ పర్సన్ నరేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ పై సనాతన చేగువేరా
# జనసేన పార్టీ అక్రమ కేసుల్ని రద్దు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

**ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కూటమి ప్రభుత్వ అక్రమ కేసులు**
**అంబేద్కర్ రాజ్యాంగ భావ ప్రకటన స్వేచ్ఛకు తూట్లు**
**దళిత క్రైస్తవ ద్వేషి పై కేసులు కట్టకుండా**
**అనలిస్ట్ నాగేశ్వర్ పై కేసులు జనసేన దిగజారుడు తనమే**
**దళిత నేత నీలం ఆరోపణ**

సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ పై సనాతన చేగువీర జనసేన పార్టీ అక్రమ కేసులు బనా యించటం అంబేద్కర్ రాజ్యాంగ భావ ప్రకటన స్వేచ్ఛకు తూట్లు పడవడమేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. సోమవారం స్థానిక సమితి కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఇటీవల అనలిస్ట్ ప్రొఫెసర్ నాగేశ్వర్ పై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి తన పార్టీ సమీక్ష సమావేశంలో చెప్పిన మాటలను ప్రొఫెసర్ నాగేశ్వర్ మీడియా ద్వారా చెప్పటాన్ని జనసేన పార్టీ దేశద్రోహంగా పరిగణించటం హేయమన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన సనాతన స్టార్ ప్రతిపక్ష నేత జగన్‌ను అరెస్టు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేసినట్లు, అందుకు అమిత్ షా జగన్ తమ శాశ్వత మిత్రుడు అని చంద్రబాబు నాయుడు ఇనిస్టెంట్ మిత్రుడని చెప్పారన్నారు. కాబట్టి జగన్ను జైలుకు పంపాలని కోరికను విడనాడాలని ఎవరి పని వారు చూసుకోవాలని హోంమంత్రి అమిత్ షా సూచించినట్లు ఆంధ్ర చేగువేరా పవన్ కళ్యాణ్ తన ముఖ్య నాయకులతో పార్టీ సమావేశంలో పార్టీ నేతలకు చెప్పినట్లు తెలియజేశారు. ఇందుకు ఆగ్ర యించిన డిప్యూటీ ముఖ్యమంత్రి తిరుపతి లడ్డుల్లో కల్తీ జరిగిందని గగ్గోలు పెట్టిన కమలం పార్టీ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఆగ్రహించి తమ బండారం బయటపడిందని రెచ్చిపోయి ప్రొఫెసర్ నాగేశ్వర్ పై జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ప్రభుత్వంలో వేలాదిమంది యువతులు ఆంధ్ర ప్రదేశ్ లో మాయమయ్యారని గగ్గోలు పెట్టిన ఉత్సద్ భగత్ సింగ్ పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన ఉప ముఖ్యమంత్రిగా ఉండి కూడా మాయమైపోయిన యువతులను ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు రప్పించలేదన్నారు. అలాగే యువతులను మోసం చేసి మాయం చేసిన కామాంధులు ఉమెన్ గ్రాఫిక్ కింగ్ ముఠా లను ఎందుకు అరెస్టు చేయించలేదన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ భర్త సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అక్రమాలకు పాల్పడుతుందని ఈవీఎంలు ట్యాంపరింగ్ చేస్తుందని అనేకసార్లు మాట్లాడినా బిజెపి గాని బీజేపీ ప్రయోజత




జనసేన పార్టీ నాయకులు కానీ పరకాల ప్రభాకర్ పై కేసులు పెట్టకపోవటానికి కారణం ఏమిటన్నారు. ఎలక్షన్లు జరుగుతున్న రాష్ట్రాలలో స్పెషల్ ఇంటెన్సియల్ రివ్యూ పేరిట ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తూందని, ఓటు చోరీకి పాల్పడుతుందని ఎన్నో సందర్భాల్లో మాట్లాడిన కమల వికాసిత జనసేన పార్టీ నాయకులు ఎందుకు పరకాల ప్రభాకర్ పై కేసులు పెట్టలేదన్నారు. పరకాల ప్రభాకర్ కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ భర్త కావడం బ్రాహ్మణ కులానికి చెందిన వాడు కావడమేనని, ప్రొఫెసర్ నాగేశ్వర్ వైశ్య కులానికి చెందిన వాడు కాబట్టి ఆంధ్ర చేగువేరా ఉప ముఖ్యమంత్రి వైశ్య కులానికి చెందిన ప్రొఫెసర్ నాగేశ్వర్ పై అక్రమ కేసులు పెట్టిస్తున్నారన్నారు. ఆకివీడులో రామాలయం పేరుతో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాలలను రెచ్చగొట్టి 63 మంది మాలలని విద్యార్థులు మహిళలు అనే తేడా లేకుండా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే దళితులు ఫిర్యాదు చేసిన పై ఎందుకు కేసులు కట్టలేదన్నారు. చర్చిలను కూల్ చేస్తాం,దళిత క్రైస్తవుల రిజర్వేషన్లు రద్దు చేస్తాం.ఎస్సీ ఎస్టీ కేసులు రాష్ట్రంలోనే లేకుండా చేస్తాం. అంటూ దళితల ఓట్లు మాకు అవసరం లేదంటూ రంకలేస్తున్న రఘురామకృష్ణం రాజు పై రంకలేస్తూ దళితులను క్రైస్తవులను అవమానిస్తూ వారి మనోభావాలు దెబ్బతినేలా రాజ్యాంగ వ్యతిరేక మత విద్వేషాలు సృష్టిస్తున్న డిప్యూటీ స్పీకర్ పై కూటమి ప్రభుత్వం ఎందుకు కేసులు కట్టడం లేదన్నారు. అగ్రకుల మనువాద మీడియా జర్నలిస్ట్ సంఘాలు కూడా అధికార కూటమి కనుసన్నల్లో ఉంటూ సామాజిక విశ్లేషకులు, అన్లిస్ట్ వాస్తవాది ప్రొఫెసర్ నాగేశ్వర్ కు మద్దతు తెలప లేదన్నారు. చంద్రబాబు మనసులో ఏముందో పవన్ కళ్యాణ్ కు పది రోజులు జ్వరం ఎందుకు వచ్చిందో పసికట్టి వార్తలు రాసి విశ్లేషణ చేసి హార్ట్ డోన్ అగ్రకుల అధికార పార్టీ జర్నలిస్టులు ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల పై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలి

**భారత చైతన్య యువజన పార్టీ**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

భారత చైతన్య యువజన పార్టీ జాతీయ నాయకులు బోడె రామచంద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న పలు కీలక సమస్యల పై సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా రాష్ట్రంలోని విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యా నాణ్యత మెరుగుదల, ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, అలాగే అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా రంగంలో పెరుగుతున్న అసమానతలు, అధిక ఫీజులు, సరైన సౌకర్యాల లేమి, ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత సమస్యలు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చల్ల హరి నారాయణ, రాజా సభ్యులు మీసాల సమరాజ్యం, స్టేట్ బీసీ కోఆర్డినేటర్ అంగిరేకుల ఆదిశేషు, సంతనూతలపాడు నియోజకవర్గ కన్వీనర్ తోకల వెంకటరమణ తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.విద్య హక్కు ప్రతి విద్యార్థికి సమానంగా అందే వరకు భారత చైతన్య యువజన పార్టీ ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## మహానాడు వేడుకలను విజయవంతం చేయాలి




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 25)

చిన్నగంజాం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య అధ్యక్షతన మండల నాయకులు , పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో మే 27, 28 తేదీల్లో మండల పరిధిలోని రెండు క్లస్టర్లలో మహానాడు 2026 డిజిటల్, వర్చువల్ వేడుకల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్ష,కార్యధర్శి లు వీరయ్య, అజాద్ మాట్లాడుతూ మండలంలోని రెండు క్లస్టర్లయిన చిన్నగంజాం, పెదగంజాం క్లస్టర్స్ ఇంచార్జిలైన బత్తుల శ్రీనివాసరావు, ఆశోది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చిన్నగంజాం క్లస్టర్ నందు నిర్వహక వేదికగా శ్రీవాసవికన్యక పరమేశ్వరి ఎసి హాల్, పెద్దగంజాం క్లస్టర్ నందు తూర్పు రచ్చబండ వేదికల వద్ద వేడుకలు జరుగున్నాయన్నారు. మహానాడు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, రెండు క్లస్టర్లు నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మహానాడు నిర్వహిస్తునట్లు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో పోద వీరయ్య, అబ్దుల్ కలాం అజాద్, నరహరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, తుమ్మలపెంట జయరావు, తూమాటి శ్రీనివాసరావు, నరసింహారావు, విష్ణు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బచన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరు నియోజకవర్గానికి సాగర్ జలాలు

**ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో**
**తాగునీటి సమస్యకు చెక్**
**ఈ నెల 29న నియోజకవర్గంలోకి ప్రవేశించనున్న సాగర్ నీరు**
**ఆరు మండలాల చెరువులు నింపాలని అధికారులకు ఆదేశాలు**

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 25)



పర్చూరు ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఎన్ఎస్పి కాలువకు నీటి విడుదల ప్రారంభమైంది. ఉన్నతాధికారుల ఆదేశాలు, తాగునీటి శాఖలతో జరిగిన చర్చల అనంతరం సోమవారం నుంచి తాగునీటి అవసరాల కోసం సాగర్ జలాలను విడుదల చేయాలని నిర్ణయించారు. ఎన్ఎస్‌జేసీ కాలువలో తొలి విడతగా 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన అధికారులు, దశలవారీగా విడుదలను 6000 క్యూసెక్కులకు పెంచనున్నట్లు తెలిపారు. కాలువల క్లియరెన్స్ సర్టిఫికెట్లు వెంటనే సమర్పించాలని అన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులతో సమీక్ష నిర్వహించి నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని స్పష్టం చేశారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, చిన్నగంజాం మండలాల పరిధిలోని అన్ని చెరువులు సాగర్ జలాలతో నిండేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈనెల 29 నాటికి సాగర్ జలాలు నియోజకవర్గంలోకి ప్రవేశించే అవకాశముందని పేర్కొంటూ, అప్పటిలోగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల వారీగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు. సాగర్ జలాల విడుదలతో నియోజకవర్గంలోని మంచినీటి చెరువులు నిండిపోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు ఉపశమనం లభించనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ఎ సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నిక**











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్స్ యూనియన్ ప్రకాశం జిల్లా కమిటి నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం నూతన అధ్యక్షుడిగా ఎ సుబ్బారావు, ఉపాధ్యక్షురాలిగా టి శైలజ, ప్రధాన కార్యదర్శిగా జి మల్లిఖార్జునరెడ్డి, కార్యదర్శిగా ఈర్ల శ్రీనివాసులు, కోశాధికారిగా బిఎస్ఎస్ సంజీవరాజు, కార్యవర్గ సభ్యులుగా మేకపాటి మల్యాద్రి, పఠాన్ హనీఫ్ ఖాన్, బైరపునేని శ్రీనివాసరావు, బచ్చు కోటేశ్వరరావు, శ్రీకృష్ణ రథం, జజ్జర ఏడుకొండలు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, షేక్ కాలేషావలి, గోరంట్ల వెంకట్రావు, షేక్ హ్యూమయూన్ భాషా, యంవియస్ శాస్త్రి, అంగలకుర్తి ప్రసాద్, జోగి శ్రీనివాసరావు, యం వి శ్రీనివాసరావు, సిడిదెల ప్రతాప్‌రెడ్డి, కోరుకొండ సుబ్బారావు, కంచర్ల శివలింగేశ్వరరావు, పల్లపు శేషుకుమార్, ఈదర రాఘవరావు, మద్దిరాల సాంబశివరావు, శ్రీనివాసాచారి లు ఎంపికయ్యారు. నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి సత్కరించి అభినందనలు తెలియజేశారు.



# ప్రజా ఫిర్యాదుల పై సత్వర న్యాయం అందించే లక్ష్యంగా మీ కోసం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 25)

ప్రజా ఫిర్యాదులపై సత్వర న్యాయం అందించే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, పోలీసు అధికారులు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 41 మంది ఫిర్యాదులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి అందజేశారు. అనంతరం పోలీస్ అధికారులు వారితో ముఖాముఖిగా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలను తెలుసుకొని, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ అస్సన్, కొనకనమిట్ల ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్చువల్‌గా ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 25)

కందుకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా, వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె దగ్గర సుమారు 100 ఎకరాలలో ఏర్పాటు కాబోతున్న మీవీజు పార్కుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించగా సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, వలేటివారిపాలెం మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వేడుకలో పాలుపంచుకున్నారు. తొలి విడతగా 20 ఎకరాల్లో 9 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఇప్పటికే ఏర్పాటు కాగా, కొత్తగా మీవీజు పార్కు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన సొంత మండలానికి త్వరలో అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్న సంతోషం కంటే వేల మందికి ఉపాధి దొరుకుతుందన్న ఆనందమే ఎక్కువగా ఉందన్నారు. వలేటివారిపాలెం చుట్టుపక్కల గ్రామాల నుంచి వలసలు ఎక్కువగా ఉంటాయని, పరిశ్రమలు వస్తే వారందరికీ ఇక్కడే ఉపాధి దొరుకుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. నియోజవర్గానికి చెందిన వారు ఎవరైనా, ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తే, వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో అయ్యవారిపల్లె ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయమన్నారు. నీటి వసతి కోసం రాళ్లపాడు రిజర్వాయర్, పక్కనే జాతీయ రహదారి ఉండటం కూడా కలిసి వచ్చే అంశాలుగా పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గానికి ఇంత మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌కి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి అనేక ప్రతిపాదనలతో వారిద్దరి దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. వారి సహకారం వలనే పార్కుకు శంకుస్థాపన చేయగలిగామన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఎంఎస్ఎంఈ పార్క్ చక్కని అవకాశమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 35 పైగా ఇలాంటి పార్కులకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. ఈ పార్కు ద్వారా వచ్చే అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డిఈ స్వర్ణలత, ఎంపీడీవో శంకర్రావు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కంద్రా మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచాల మల్లికార్జున, పార్టీ నాయకులు రాజా, కోడలి భాస్కర్, ఎల్లంపల్లి భరత్, ఆవుల నరేష్, కామినేని రఘు, చెరువుపల్లి మాల్యాద్రి, కామినేని అశోక్, కామినేని వీరయ్య, ప్రగడ శీను, కాకుమాని హర్ష, మార్తాల సుబ్బారెడ్డి, చొప్పర బ్రహ్మయ్య, మానికొండ కొండయ్య, వలేటి మధు, పసుపులేటి సుధాకర్, కర్ణ కృష్ణారెడ్డి, ప్రగడ మోహన్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# నిర్లక్ష్యం వీడి సమస్యలపై దృష్టి పెట్టండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 25)

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సకాలంలో పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. కొంతమంది అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడంతో పాటు నోటీసులు ఇవ్వకుండా ఎండార్స్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు వారి పరిధిలో సమస్యల పరిష్కారం ఏ విధంగా ఉందో సరి చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 163 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి 83, ఇతర సమస్యల పై 80 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, అజయ్ కుమార్, హౌసింగ్ పీడీ మోహన్‌రావు, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, అన్ని మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# పురుగు మందుల షాపులు తనిఖీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 25)

మండలంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు పలు పురుగు మందు షాపులలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 227.5 లీటర్లు, రూ.76,020 విలువ గల ప్యారా క్వాట్ డైక్లో రైడ్ 24 % కలుపునాసినిని 60 రోజులు పాటు అమ్మకాలు నిలుపుదల చేయటం జరిగిందన్నారు. ఈ కెమికల్ వల్ల మనుషులకు కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, కావున ప్రభుత్వం వెంటనే ఈ కెమికల్ అమ్మకం, పంపిణీ, వినియోగం పై 60 రోజుల పాటు నిలుపుదల చేయమని ప్రభుత్వం వారు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. తదుపరి విచారణ తర్వాత ఈ విషయం పై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. అలాగే పొదిలి మండలంలో ఎరువులు డీలర్లకు ఎరువులు కచ్చితంగా ఎంఆర్‌పీ ధరలకే అమ్మకాలు చేయాలని సూచించారు. ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్ల వద్ద ఉన్న పాత స్టాక్ పాత ఎంఆర్‌పీ ధరలకు ప్రకారమే రైతులకు అమ్మకాలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు లైసెన్స్ డీలర్స్ వద్ద నుండి విత్తనములు, పురుగు మందులు, ఎరువులు కొనేటప్పుడు రైతులు తప్పని సరిగా బిల్లు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరం పరిష్కారించాలి

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### పోలీస్ గ్రీవెన్స్‌కు 66 ఫిర్యాదులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

ప్రకాశం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "మీకోసం" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫిర్యాదు దారుల అర్జీలను జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. నడవలేని వారి వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ , ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే విచారణ చేపట్టి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. పోలీస్ గ్రీవెన్స్‌కు 66 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి శ్రీధర్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య, సంతమాగులూరు సీఐ శేషగిరిరావు, కొండేపి సీఐ రమణయ్య, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 25)

మండలంలో బోగినేని కల్యాణమండపంలో జరగనున్న మహానాడు ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి, క్లస్టర్ ఇంచార్జి జివి చలపతిరావు, గ్రామ పార్టీ నాయకులు కెవి రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడుకు వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# నేడు పర్చూరులో మెగా ఉచిత వైద్య శిబిరం

### ఎన్టీఆర్ జయంతి, మహానాడు సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు

### కొల్లవారి కళ్యాణ మండపంలో ఉదయం నుంచే వైద్య సేవలు

### ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 25)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా మహానాడు వేడుకల నేపథ్యంలో పర్చూరులో మంగళవారం భారీ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. పర్చూరు మండల కేంద్రంలోని కొల్లవారి కళ్యాణ మండపంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, నోవా అగ్రి గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ఆసుపత్రుల వైద్య నిపుణులతో విస్తృత స్థాయిలో వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ శిబిరంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఒంగోలు హెచ్‌సీజీ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టనున్నారు. గుంటూరు అస్టర్ రమేష్ హాస్పిటల్ నిపుణులు గుండె, ఊపిరితిత్తుల సంబంధిత పరీక్షలు, ఈసీజీ, ఈకో, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అలాగే గుంటూరుకు చెందిన సాయి హారిక హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు కూడా శిబిరంలో పాల్గొని సేవలు అందించనున్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇవ్వడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సకు సంబంధించి సూచనలు కూడా అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా ప్రజలకు సమాచారం అందించి పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

# మీకోసం అర్జీలను సహేతుకంగా సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

ఒంగోలు ప్రజల సంతృప్తే లక్ష్యంగా ' మీకోసం ' అర్జీలను సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యు అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎస్‌డీసీలు కళావతి, మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరం పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదన్నారు. అధికారి తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీఓపెన్ కాకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 286 అర్జీలు వచ్చాయి. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఇందులో పాల్గొన్నారు.

# రూ.15 కోట్ల వ్యయంతో మేకలవారిపల్లిలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవం





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 25)

కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నచర్యలో భాగంగా సోమవారం మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ పరిధిలో గల మేకలవారిపల్లిటోల్, ప్లాజాసమీపాన సుమారు 15 కోట్ల వ్యయంతో ఏపీక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కును మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ఇలాంటి పార్కులు ప్రారంభించడం వల్ల ఈ పరిసర ప్రాంతమంతా పారిశ్రామికంగా అభివృద్ధిచెందేందుకు ముందడుగు పడిందన్నారు. అంతేకాకఇప్పటికేకొనకలమిట్టమండలంలోసుమారు 3 వేల కోట్లతో ప్రారంభించిన రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పనులు అతివేగంగా చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పరిశ్రమల వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధిత అధికారులు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు రైతులను ఆదుకోవాలి




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 25)


ఎస్‌టిసికి నిధులు కేటాయించి, పొగాకును కొనుగోలు చేయించేందుకు మార్కెట్‌లో పోటీ తత్వాన్ని పెంచి, పొగాకు రైతులను ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కందుకూరులో నిరసన కార్యక్రమం ఎస్‌టిసికి నిధులు కేటాయించి, మార్కెట్ లో పోటీతత్వాన్ని పెంచి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పొగాకు రైతులను ఆదుకోవాలని కందుకూరు లోని పామూరు రోడ్ లో గల 27 వ పొగాకు వేలం కేంద్రం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు పొగాకు రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాదాల రమణయ్య, కే వీరారెడ్డి మాట్లాడారు, పొగాకు రైతుల ఆందోళనకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పా రమేష్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు బూసి సురేష్, రైతు నాయకులు నేతి మహేశ్వరరావు మాట్లాడారు. విదేశీ మారకద్రవ్యాలు, ఎక్సైజ్ సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా ఆదాయాలు వస్తున్నాయని పేర్కొన్నారు. పొగాకు కంపెనీలు వేల కోట్ల రూపాయల లాభాలను అర్జిస్తున్నారని చెప్పారు. కానీ పొగాకు రైతులు మాత్రం నష్టాల్లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సంవత్సరం 28 వేలతో పొగాకు వేలం ప్రారంభించి, రోజురోజుకు ధరలు పతనవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పొగాకు బోర్డు కు తెచ్చిన బెళ్ళలో 50 నుండి 70 శాతం వరకు నోబిడ్స్ పెట్టి తిరస్కరించడం ద్వారా రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పొగాకు రైతుల సమాఖ్య, ఎస్ టి సి ద్వారా 500 కోట్లు నిధులు కేటాయించి, పోగాకు కొనుగోళ్లు మొదలు పెట్టాలని కోరారు. నో బిడ్స్ లేకుండా పూర్తిగా పొగాకు కొనుగోళ్లు చేయాలని, క్వింటాల్ కి 30 వేలుకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా కానట్లయితే ఈపాటికే గత రెండేళ్లుగా పొగాకు రైతులకు ఖర్చులు పెరిగి, నష్టాలు వచ్చి, రైతులను ఆదుకునే వాళ్ళు లేక, రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితికి వెళ్లకుండా రైతులను ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండల రైతులు తోకల సుబ్బారావు, వరికూటి సంజీవరెడ్డి, తాటికొండ రమణయ్య, ఉట్లపల్లి వెంకటేశ్వర్లు, అనుమోలు రత్తయ్య, మాదాల మాధవ, మామిళ్ళపల్లి మహేష్, నాయుడు, వలేటి సుధాకర్, బోరెడ్డి రమణయ్య, మహేంద్ర, చెన్నకేశవులు, దువ్వూరి జాన్, ఆనంద్, సుభాను, తదితరులు పాల్గొన్నారు.




# నవోదయ విద్యా విధానం ఆదర్శనీయం

### లింగంపల్లి నవోదయ రీజనల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

### విద్యార్థులతో ముచ్చటించి ల్యాబ్‌ల పరిశీలన






(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 25)

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హైదరాబాద్‌లోని లింగంపల్లి జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ పాఠశాలను పరిశీలించి అక్కడి విద్యా విధానం, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.నవోదయ ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ బండి చక్రపాణితో ఎమ్మెల్యే ఏలూరి సమావేశమై నవోదయ పాఠశాలల నిర్వహణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలపై చర్చించారు.పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, జీవశాస్త్ర ప్రయోగశాలలను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రయోగాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ఆయనను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన ఏలూరి సాంబశివరావు వారి లక్ష్యాలు, విద్యాభ్యాసం, భవిష్యత్ ఆశయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నవోదయ విద్యాలయాలు గొప్ప అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. క్రమశిక్షణ, నాణ్యమైన బోధన, ఆధునిక వసతులతో నవోదయ పాఠశాలలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం నవోదయ ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ బండి చక్రపాణి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పాఠశాల ప్రత్యేకతలను వివరించారు.

# ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయించాలి

### ఏపి ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు వినతి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 25)

ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయించాలని కోరుతూ పల్నాడు జిల్లా దుర్గి మండలం కోలగుట్ల గ్రామం కొత్తపల్లి వారి వివాహ కార్యక్రమానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ ను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు పలు ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని, ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటై సభ్యులుగా నియామక పత్రాలు తీసుకొని 9 నెలలు గడుస్తున్న సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని, ఈ విషయాన్ని ఈ కమిటీలకు చైర్మన్గా ఉన్న పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన కాలయాపన చేస్తున్నారని, ఈ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిపై పనిచేసే నివేదిక అందించవలసిన అవసరం మాపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, గుంటూరు బాపట్ల జిల్లాలలో ఇప్పటికే రెండుసార్లు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేశారని, ఈ జిల్లాలో పౌరోహక్కుల దినోత్సవం అధికారులు సక్రమంగా నిర్వహించడం లేదని చట్టాలపై హక్కులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందని చట్టాలపై అవగాహన లేకపోవడం వలన సమాజంలో దళితులపై దాడులు జరుగుతున్నాయని, పౌరహక్కుల దినోత్సవం సక్రమంగా జరిగేలా చూడాలని, ఈ జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు దాడులకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్లలో రిపోర్ట్ ఇస్తే పోలీస్ వారు వెంటనే కేసులు రిజిస్టర్ చేయడం లేదని చేసేలా చూడాలని, జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇప్పించే విధంగా చూడాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సోషల్ వెల్ఫేర్ డిడి ఈ రాజేశ్వరమ్మ, డివిఎంసి కమిటీ సభ్యుల పట్ల, దళితుల పట్ల వివక్ష చూపిస్తున్నారని, సమావేశాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించేలా చూస్తానని, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు త్వరితగతిన ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల దాసు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు గుత్తి వందనం, ఇరికి సాగర్, అంకూరి రాములు, కొత్తపల్లి అమృతరావు, పొన్నాల ప్రవీణ్ కుమార్, పాస్టర్ ఆలేటి జోషప్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# కంభం ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల బాధలు తీరేదెన్నడు

### రోడ్డు ఆక్రమణలు తొలగించే అధికారులే లేరా

(షణ్ముఖ వెలుగు, కంభం, మే 25)





కంభం ఆర్టీసీ బస్టాండ్ నిత్యం వందలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే ముఖ్య కేంద్రంగా కొనసాగుతోంది. అయితే బస్టాండ్ పరిసరాల్లో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ఆక్రమణలు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. రోడ్లపై తోపుడు బండ్లు, పండ్ల వ్యాపారాలు, అనధికారిక దుకాణాల కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, చిన్నపిల్లలతో ప్రయాణించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిరు వ్యాపారులు బస్సులు తిరగడానికి కూడా వీలులేకుండా చేసిన పరిస్థితి నెలకొంది. యదేచ్ఛగా రోడ్డు పైనే తోపుడు బండ్లు పెట్టి మమ్మల్ని అడిగేవాడు ఎవడు అనే విధంగా ప్రవర్తిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురించేస్తుంది. అప్పుడప్పుడు అధికారులు వచ్చి హడావిడి చేసి వెళ్లిపోతారు తరువాత ఎవరూ పట్టించుకోరు. అలాగే ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఆక్రమణలు తొలగించే అధికారులు లేరా? ప్రయాణికుల భద్రతపై దృష్టి పెట్టేది ఎప్పుడు? అని స్థానిక ప్రజలు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్, ట్రాఫిక్, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించి బస్టాండ్ పరిసరాల్లో క్రమబద్ధత తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 25)

పెండింగ్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు అన్నారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసు అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం నుంచి సోమవారం ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో వీడియోకాన్ఫరెన్సు ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. అదృశ్య కేసుల ఛేదనలో సాంకేతికత వినియోగం విధానాలు అనుసరించాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్‌ను పెంచి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇంకా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. బక్రీద్ పండుగకు అన్ని ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, అరెస్టులు, దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, కేసుల ఛేదన, పరిష్కారం, నేర నియంత్రణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. యూఐ కేసులు తగ్గించి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసులో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరణపై దృష్టి పెట్టి, కన్విక్షన్ రేటును పెంచాలన్నారు. ప్రాపర్టీ, చైన్ స్నాచింగ్, దేవాలయ నేరాల జరిగినప్పుడు వెంటనే దర్యాప్తు మొదలు పెట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. చెడు, నేర చరిత్ర గల వ్యక్తుల పై ప్రత్యేక నిఘా, ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నైజేషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరస్తుల ట్రాకింగ్, దొంగిలించబడిన వాహనాలను ఆధునిక సాంకేతిక వ్యవస్థ ను ఇంకా ఉపయోగించాలన్నారు. దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తు తెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా కుంభాకార దర్పణాలు, ఇంకా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్సిడెంట్ కు సంబంధించిన రిపోర్ట్సును నిర్ణీత కాలవ్యవధిలో కోర్ట్‌కు పంపించాలన్నారు. స్మార్ట్ పోలీసింగ్ సాంకేతికత అప్లికేషన్లో భాగంగా సెంట్రల్ క్రైమ్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ , సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను సమర్థవంతంగా వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించవచ్చని తెలిపారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే గుర్తించి వాటిని క్లీన్ చేయించాలని, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, సంబంధిత నేరాలను నియంత్రించాలి. డ్రోన్ సర్వైలెన్స్ విస్తృతంగా నిర్వహించాలి. ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలి. బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు, దర్శి, మార్కాపురం డిఎస్పీలు ఆర్ శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, యు నాగరాజు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ జగదీష్, సీఐలు, ఎస్ఐలు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవ్య స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

మల్లేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులోని సత్యనారాయణపురంలో ఏర్పాటు చేసిన భవ్య స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించారు. స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ యొక్క ప్రత్యేకతను గురించి నిర్వాహకురాలు ఈవీఎస్ లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసతలు కలిగిన పిల్లలకు ఈ స్కూల్ లో ప్రత్యేక విద్యను అందించడం జరుగుతుందన్నారు. స్కూల్స్ నిర్వహణలో ఎంతో అనుభవం కలిగిన లక్ష్మి ఆధ్వర్యంలో స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ బాగా నడుస్తోందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, టీవీ శ్రీరామమూర్తి, టీడీపి డివిజన్ కన్వీనర్ విజయభాస్కర్, గుంటూరు రాంబాబు, పప్పు శ్రీనివాసరావు, గోపు వీరాంజనేయులు, తెలుగు మహిళ నాయకురాళ్లు నాళం నరసమ్మ, అరుణారెడ్డి, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతుల సమస్యలు తీర్చాలి గిట్టుబాటు ధర కల్పించాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 25)

పొగాకు రైతుల సమస్యలు తీర్చాలని, గిట్టుబాటు ధర కల్పించాలని సోమవారం త్రోగుంటలోని పొగాక వేల కేంద్రం 2 వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్జీనియా పొగాకు కొనుగోలుకు రూ.500 కోట్లు కేటాయించాలని, సమాఖ్య ఎస్టిసి పొగాకు బోర్డుల ద్వారా కొనుగోలు చేయాలని, క్వింటాకు రూ.36 వేలు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పొగాకు బేళ్లను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చుండూరి రంగారావు, జయంతి బాబు, 10 గ్రామాల పొగాకు రైతులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం రైతుల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం

### పొలాలకు వెళ్లే దారిలో రూ.40 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం

### ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా శంకుస్థాపన

### నాగేశ్వరరావు కృషికి అన్నదాతల కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 25)

మండలంలోని కృష్ణాపురం రైతుల కష్టాలు తీరబోతున్నాయి. ఎలికేరు చెక్ డ్యాం నుంచి చాగొల్లు చెరువుకు వెళ్లే కాలువపై కృష్ణాపురం పొలాల వద్ద బ్రిడ్జి పదేళ్ల క్రితం కూలిపోగా దాని స్థానంలో రూ.40 లక్షల నిధులతో కొత్తగా బ్రిడ్జి నిర్మించనున్నారు. ఆ పనులకు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతన్నలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2015లో బ్రిడ్జి శిథిలావస్థలో ఉన్నప్పుడే అప్పటి ఎమ్మెల్యేకు తాము తెలియజేశామని, ఊరంతా చందాలు వేసుకొని నిర్మించుకోవాలంటూ ఆయన వ్యంగంగా మాట్లాడారని రైతులు గుర్తు చేసుకున్నారు. బ్రిడ్జి గురించి కనీసం పట్టించుకోకపోతే, తామే తాత్కాలిక రిపేర్లు చేయించుకొని రాకపోకలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణాపురం రైతుల భూములన్నీ ఇటువైపే ఉన్నాయని, బ్రిడ్జి కూలిపోవడంతో పంట ఉత్పత్తులు తెచ్చుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్య గురించి ఎన్నికలకు ముందు తన దృష్టికి రైతులు అనేకసార్లు తీసుకొచ్చారని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో రూ.40 లక్షలతో కొత్తగా బ్రిడ్జి నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, స్మశానాల అభివృద్ధి లాంటి కనీస వసతుల ఏర్పాటుకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడుపదుల వయస్సులో ప్రజల కోసం పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సకాలంలో నాణ్యతగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు చక్రవర్తుల విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ జేఈ సీతారామయ్య, టీడీపీ నాయకులు మందాడి హనుమంతరావు, కొల్లి శేషయ్య, కోడిపల్లి పోతురాజు, మందాడి ప్రసాద్, నక్కా మస్తాన్, చౌడుబోయిన హరిబాబు, గణపతిరాజు చలపతి, జాజుల రవి, మల్లవరపు కోటిరెడ్డి, లక్కంరాజు వెంకట్రామరాజు, పోలుబోయిన శ్రీను, రాచగర్ల శివ, కూనం బ్రహ్మారెడ్డి, బండి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# వెయ్యి ఫైన్...అయితే మాకేంటి?







(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 25)

మేదరమెట్లలోని పైలాన్ సెంటర్ వద్ద రోడ్డు వెంబడి కొంతమంది వ్యాపారస్తులు వ్యర్థాలను వేయడంతో ఆ మార్గాన వెళ్లాలంటేనే ప్రయాణికులు ముక్కు మీద వేలు వేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దుర్వాసన వస్తుండడంతో అ మార్గాన వెళ్లాలంటేనే ఇబ్బంది పడుతున్నామని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు రోడ్డు వెంబడి వ్యర్థాలు వేస్తే రూ.1,000 లు ఫైన్ అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ అయితే మాకేంటి అనే ధోరణిలో వ్యాపారస్తులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే గ్రామపంచాయతీ అధికారులు వెయ్యి రూపాయలు ఫైన్‌ను అమలు చేస్తేనే కొంతమేర సమస్య పరిష్కారం అవుతుందని పలువురు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు వెంబడి దుర్వాసన వచ్చే చెత్త సమస్యను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com